కథ

# సమాధానం?

"ఉన్నట్టుండిలేచాడు సుధీర్. 'నే వస్తా శ్రీకాంత్' అంటూ వెళ్లిపోయాడు.

× × × ×

బయట ఈదురుగాలి మొదలైంది.

శ్రీకాంత్ మనసంతా గచ్చుపొదలావుంది. చిక్కులుపడిపోయిన దారపుండలా వుంది.లేచి హాల్లో పచార్లు చేశాడు. ఇల్లంతా కలియదిరిగాడు.

ఇల్లంతా బావురుమంటోంది.రోజూ ఈ సమయానికి చరిత,చరణ్ కోలాహలం సాగుతూవుండేది. తానూ సుమిత్రా హోమ్ థియేటర్‌ని ఎంజాయ్ చేస్తూ,పిల్లల కేరింతలతో శ్రుతి కలుపుతూ వుండే వాళ్ళు.

ఆ ముగ్గురూ మావగారింటికి వెళ్ళి పదిరోజులైంది. వాళ్ళు వెళ్లిన మర్నాటినుంచే ఇంట్లో నుంచివిలువైనవస్తువులు ఒక్కొక్కటే వెళ్లటమూ మొదలైంది. కారుతో మొదలు. అవును అది 'స్విఫ్ట్' కదా! మర్నాడు సుమిత్ర శాంట్రో. ఆమె కంప్యూటర్. బాక్స్ టైప్ దీవాన్లురెండు. ఐరన్‌సోఫా సెట్ - సెంటర్, కార్నర్ పీస్‌లతో సహా. రెండుడ్రెస్సింగ్ టేబుల్స్.వాల్‌మిర్రర్స్.ఆరుసీట్లడైనింగ్ టేబుల్. నాలుగు రోజుల క్రితం హోమ్ థియేటర్‌ని సెకండ్ సేల్స్ అగర్వాల్ తీసుకుపోయాడు.తొమ్మిది వేలిచ్చాడు! కొనే వాడికి చెడి అమ్ముకునే వాడెప్పుడూ లోకువే మరి!

'దారికనుక్కోఫజిల్‌లా తయార యింది బతుకు. దినదిన గండం.

ఆరునెలల క్రితం కంపెనీవారి మొదటి సర్క్యులర్.

నెమ్మదిగా అప్రైజల్‌ఆగిపోయింది.

అతర్వాత నెలలో బెంచ్‌మీద వాళ్ళకి ఉద్వాసన ఆరంభమైంది.మరో నెలకి సుధీర్ వంటి వాళ్లకి పింక్ స్లిప్స్. ప్రాజెక్ట్ పూర్తయిందనీ, వేరే కాంట్రాక్టులు లేవనీ కొందరిని బయటికి నడిపించారు.

ఆ క్రమంలోనే.... తన పరిస్థితి? వర్చువల్ పూల్.నిజానికది వర్చువల్ పూల్. నాలుగునెలలు సగంజీతం. కుంటినడక.ఆ తర్వాత? ప్రాజెక్ట్ రాలేదు. ఫలితం? ఒకటవ తేదీ నుంచీ ఔట్! ఇవ్వాళ తేదీ - ఇరవై రెండు!

రెజ్యూమ్‌నెట్‌లో మూలుగుతోంది. రెస్పాన్సెస్ లేవు.ఆశలూ లేవు. మొన్నీమధ్య సమీర చెప్తోంది 'డీటీపీ ఆపరేటర్‌గా పోదామన్నా అక్కడా పోటీయే' అని. జోక్‌లే మిగిలినై! 'జోక్‌గాదు. హార్డ్ రియాలిటీ' అని ఆమే హెచ్చరించింది.

ఠక్కున ప్లాస్టిక్ కుర్చీలో కూచుని డైరీ తీశాడు శ్రీకాంత్.

అంకెలతో ఆడుకోసాగాడు. హౌసింగ్‌లోన్ ఇన్‌స్టాల్‌మెంట్, పాలసీ ప్రీమియంలు,పిల్లల స్కూల్ ఫీజు... అన్నీ భూతాలు!అవును. మంచి చదువు, మంచి చదువు అనిశతపోరి పిల్లల్ని అంతర్జాతీయ పాఠశాలలో చేర్పించింది సుమిత్ర. మొదట్లో కొంత గునిసినా చివరికి తానూ సరే అన్నాడు. నిజానికి తన ఆంతర్యంలోనూ పిల్లల స్కూలు తమ 'స్థాయి' కి తగినట్లుండాలి.

శ్రీకాంత్‌కి నవ్వొచ్చింది 'స్థాయి' 'లెవెల్' సోషల్ స్టేటస్...మంచు తెరలా?వెలగ పండుని కరి మ్రింగుతోందా?

గాలిదుమారం లేచింది.

ఆలోచనల లోలకం ఊగుతోంది., ఊగిఊగి పోతోంది.

నిన్న-

ఇక్కణ్ణుంచే ఆలోచనలు తుఫాను మార్గం పట్టాయి. సుధీర్‌కీ, తనకీ - బుర్రెలో పుట్టుకొద్దీ ఊహలూ, ఉపాయాలూ. మూటలు మూటలుగా.... కనుచూపుమేరలోకనిపించని పరిష్కారాలు. మసకమసగ్గా ఎన్నెన్నో భవిష్యత్ దృశ్యాలు. అవన్నీ ఉపాయాల్నీ ఊహల్నీ కూడా చెరిపేసి, కరిగించి, ఛిద్రజీవనవిషాద చిత్రాల్ని తమ ముందు రాశి పోశాయి.

అప్పుడే జారిన ఆశలు; గుండె దిగుళ్ళు; జేజారిన కళ్ల పగుళ్లు... తల విదుల్చుకుని నేల చూపులు. చూపులు పైకెత్తి నింగికేసి.....

నీరవదృక్కు..... అక్కడ గుడ్డిచుక్క కడకు గుడిపూడి
జంగాల్లా లేచి నిశ్శబ్ద గమనాలు...!
కరెంటు పోయింది.
నిస్సహాయంగా ఏడుపుని
లంకించుకున్నై మబ్బులు.
నేలమీద ఏదో పడిన శబ్దం.

సెల్ వెలుగుని ఆసరా చేసుకుని కదిలాడు.

దేవుడిపటం. సీతారామలక్ష్మణ ఆంజనేయులు.అద్దంపగిలింది.కట్లూ మరకలూ. చెల్లాచెదురుగా గాజు పెంకులు. సుమిత్ర ఎంతో ప్రాణప్రదంగా చూసుకునే ఫోటో. ఫిజిక్స్ చదివిన గృహిణి భక్తిశ్రద్ధలతో నిత్యమూ ఆరాధించుకునే దేవుడు.

దాన్ని శుద్ధి చేసే ఓపికా మనసూలేవు.

కూచున్నాడు. కలవరం కదులుతూనే వుంది.

ఏమిటీ తిమిరంతో సమరం? 'ఈ యుద్ధం ఇక మనవల్లకాదు బాస్' - కలవరంలో, కల్లోలంలో సుధీర్ ఎత్తేసిన తెల్లజెండా!

కత్తుల బోనులో నడక. ఎట్లా ? ఎన్నాళ్ళు?

**విహారి**

ఎంతవరకు? 'ఇన్నోవేషన్ సమ్మిట్' కూడా ఏమన్నది? చెప్పలేమన్నది. చేతులెత్తేసే స్థితే అన్నది.

సెల్‌మోగింది.

టైమ్ పదకొండూనలభై. నడిరేయి. అంధకారం.

పరిస్థితిని తలచుకుంటే 'నడిసంద్రపునావ'! పేలవంగా నవ్వుకున్నాడు.

సెల్‌ని ఆన్ చేశాడు. అవతలినుంచీ సుమిత్ర! కుశల ప్రశ్నలు.. తన అమ్మానాన్నల ఆరోగ్యాలు. అత్తామామల ఆరోగ్యం గురించి పరామర్శ. చరిత, చరణ్ సెలవుల్ని సరదాగా గడుపుతున్నారు. 'నా చేతిలో డబ్బు అయిపోవచ్చింది' అందీ అందని సిగ్నల్స్ ఇలాంటి వార్తలఅర్థాల్ని బాగానే చేరవేస్తయ్. అటూఇటూ పచార్లు. సిగ్నల్స్ కోసం చంక్రమణం., భ్రమరం.

'ఇప్పుడే మీ అమ్మగారు ఫోన్ చేశారు. మీకు చేస్తుంటే రావటం లేదుట. మీ నాన్నగారికి ఉబ్బసం ఎక్కువగానే వుందిట. సరేగానీ... మీ చెల్లెలు వసంత.. పెళ్ళిసంబంధం...ఖాయం చేసుకున్నార్ట. ఐదారులక్షలు మనమిస్తామను కుంటున్నారు'.

దూరంనుంచికత్తి విసురు.

'ఆరోగ్యంజాగ్రత్త' సిగ్నల్ పోయింది. అసలు సిగ్నళ్ళు అందుతూనేవున్నై!

కాళ్ళూచేతులూ తడువుకుంటూకుర్చీ పట్టుకున్నాడు. కూచున్నాడు.

గాలివాన తనదాడితో విజృంభించింది.

శ్రీకాంత్ గుండె'లో' అరల్లో కల్లోలంరేగింది. ఇందాకటిఅంకెల భూతాలు ముందు నిలిచాయి. ఆ వెంటనే అమ్మా నాన్నల జ్ఞాపకాలవర్షం...

పెద్ద కంపెనీలో చిన్న గుమాస్తా ఉద్యోగం. నాన్న రక్త మాంసాల్ని ఆ కాలం లోనే హరించి పదవీ విరమణంగా ఆయాసం, గస, దగ్గు అప్పజెప్పింది. శేష జీవితానికి కాస్తంతపెన్షన్‌నిమిగిల్చింది. ఆయన రూపం తలచుకుంటే ఎండిన కరివేప కొమ్మ గుర్తుకొస్తుంది. నలుగురు కూతుళ్లూ తానూ సంతానం. అక్కలిద్దరికీ పెళ్లిళ్లు జరిపించారు. కాపరాలు మాత్రం అంతంతమాత్రం. చిరుగుల బొంతల సంసారాలే. పెద్ద చెల్లెలు సంపూర్ణపెళ్లి తన చేతులమీదుగానే జరిపించాడు. ఆమె భర్తమధుకి కుదురైన ఉద్యోగం. ఇక మిగిలింది వసంత. ఇప్పుడు వసంత పెళ్లి. తన నుంచీ సహాయం ఆశిస్తున్నారు అమ్మానాన్నా. దీన్ని 'సహాయం' అంటారా? అనొచ్చా? వెన్ను జలదరించింది శ్రీకాంత్‌కి.

గతం కెలుకుతూనే వుంది.

తనచదువుకోసం నాన్న పడిన శ్రమకి విలువేముంది? టైప్‌మిషన్ మీద రాత్రంతా జాబ్ వర్క్‌లు. అమ్మ మాత్రం? ఆమె కంటి చెమ్మ, కుట్టుమిషన్ గరగర కలిపి పెట్టినచద్దన్నం ముద్దలతోనే గదా తాను బి.టెక్ గట్టెక్కింది.

కుటుంబబాధ్యతల ఇరుసున పెట్టిన కందెనగా ఆ ఇద్దరూ ఎంతెంతరావిడితో కరగిపోయారు

తనకు బాగాగుర్తు.

ఆరోజు- ఒక రాత్రివేళ-

కలత నిద్రలో పక్కమీద కదిలితే- అదే చాపమీద పడుకున్న అమ్మ. తన నడుంమీద అమ్మచెయ్యి. 'చిక్కిపోతున్నాడు బిడ్డ. వొంటికి మించిన చదువుతో ఇలకరుచుకుపోతున్నాడు పిచ్చినాగన్న' అంటున్నది. ఆమె కళ్ళనీళ్ళు పెట్టుకోవడాన్ని మాటలు చెప్తూనే ఉన్నాయి. తనకూ ఏడుపు పొర్లుకొచ్చింది. పక్కకి తిరిగి మొహం దాచుకున్నాడు. నాన్న మాత్రం? అన్నాల ముందెప్పుడూ అంటూవుండేవాడు, 'వాడికి మీగడిష్టమే. చదువుకునే పిల్లాడు. ఆ వున్న తరక వాడికెయ్' అని. వసంత బుంగమూతి పెట్టుకొనేది. అవును. ఆవసంత పెళ్ళి. ఐదారు లక్షలు 'మన మిస్తామనుకుంటున్నారు' - సుమిత్ర వార్త. అమ్మా నాన్నలకి ఆభరోసా ఇచ్చింది తానేకదా. తప్పేముంది? కానీ ఇవాల్టి పరిస్థితి?

ప్రశ్నార్థకం?



డా॥ ద్వా.నా. శాస్త్రి రచించిన 'తెలుగు సాహిత్య చరిత్ర' 5వ ముద్రణను ఆవిష్కరిస్తున్న డా॥ కె.వి. రమణాచారి. చిత్రంలో డా॥ ఓలేటి పార్వతీశం, ఆచార్య దుర్గాప్రసాద్, డా॥ ద్వా.నా. శాస్త్రి, ఆచార్య సి. మృణాళినిలు ఉన్నారు.

గొంతెండుకుపోయిందిశ్రీకాంత్‌కి. గాయం సలుపుతోంది వాస్తవం ఈదర ఈడ్చి ఈడ్చి మొహాన కొడుతోంది.

బయట హోరుగాలి. వర్షం పూనకం వచ్చినట్లుపేట్రేగి పోతోంది ప్రకృతి. తనరెప్పలకింద ఉప్పెన. అంకెల భూతాలు. నీరసమైన భవిష్యత్తు.

కుర్చీలో వెనక్కువాలికళ్ళు మూసుకున్నాడు శ్రీకాంత్. కన్నీటిబొట్టు చెంపమీదికి జారింది. 'తాను ఏడుస్తున్నాడా!?'

చదివించలేని పుస్తకాన్ని మధ్యలో ఆపేసినట్లు తల విదిలించుకున్నాడు.

క్షణాలు కరుగుతున్నై

× × ×

ఉలికిపడి కళ్లు తెరిచాడు శ్రీకాంత్.

కరెంట్ వచ్చింది. టైమ్ రెండున్నరయింది.

సుమిత్ర మాటలు జోరీగలా ముసురుకున్నై. చరిత, చరణ్ సెలవలు అయిపోవస్తున్నై. తిరిగి వస్తారు. స్కూల్‌ఫీజులు. సుమిత్ర చేతిలో డబ్బు అయిపోతూవుంటుంది. తన చేతిలో?

లేచిటేబుల్‌మీదిఫైలూ, డైరీతీసుకున్నాడు. చిత్తుకాగితాలు తీసుకున్నాడు. అంకెలు...అంకెలు... కూడికలు... తీసివేతలు...అప్పులు... ఆదాయాలు...

శేషంమైనస్... పెద్దమైనస్. అర్థం అయీ కానిపరిస్థితి. జవాబులేని ప్రశ్నలు. తీరూతెన్నూ కానరానిస్థితి.

మరిదారి?

కొలిమిలో బొగ్గులు రాజుకుంటు న్నట్టు బుర్రలో ఆలోచనలు. కడుపులో మంట. వెన్నులో భయం పాకింది. దేహాన్ని ఉష్ణం చుట్టేసింది. ఏం కాబో తున్నాడు తాను? వసంతా, అమ్మా నాన్నల దృష్టిలో వంచకుడు. పెళ్లాం పిల్లల దృష్టిలో అసమర్థుడు. భయం కరమైన కొండ చిలువలా నిస్స హాయత పెనవేసింది. దారుణ వైనవిషద్రవంలా నిస్త్రాణ ప్రవహిస్తోంది.

సుధీర్ కళ్ళల్లో మెదిలాడు. అతనూ తనూ చేసిన శతకోటి ఆలోచనలు గుర్తుకొచ్చాయి. చర్చలు తలపుకొచ్చాయి అన్వేషించిన పరిష్కారాలూ, తీసుకున్న నిర్ణయం గుండెల్లో గంటలా

మ్రోగాయి. ఆ నిర్ణయాన్ని అమలు చేయక తప్పని పరిస్థితి. అవును అదే మిగిలిన ఏకైక మార్గం. కాగితం తీసుకుని నాలుగు వాక్యాలు గిలికాడు.

మనసులో తుఫాను నీ, బయటిబీభత్సాన్నీ అర్థం చేసుకున్నాడు. బుద్ధి ఓకే అంది. మనసు లే లెమ్మన్నది.

లేచాడు. గబగబ అడుగులు వేస్తూ వెళ్ళి కబ్బోర్డ్ చూశాడు. లేదు. సుమిత్రఅల్మైరాతీసి వెతికాడు. లేదు. బాక్సలూ, ట్రేలూ గాలించాడు. లేదు. అగర్వాల్ తీసుకుపోకుండా వదిలేసిపోయిన చిన్న టీవీ స్టాండ్, పాత బట్టలర్యాక్ షీల్డులూ బొమ్మలూ ఉన్న షోకేసంతా గాలించాడు. లేదు.

విసుక్కున్నాడు. తిట్టుకున్నాడు. సుమిత్రనీ, పిల్లల్నీ తిట్టాడు. కోపగించుకున్నాడు.' అసలు నేను యూస్‌లెస్‌ఫెలోని' అని నిందించుకున్నాడు.

ఫెళఫెళా ఉరిమింది. మెరుపు మెరిసి మాయమైంది. ఎక్కడో పిడుగు పడింది.

మళ్లీ కరెంటుపోయింది.

తుఫానేమీ శాంతించేట్టులేదు.

× × ×

తెల్లవారింది. తుఫాను ఉధృతం తగ్గినా ఇంకా ఉన్నాననంటోంది. రాత్రి అనుకున్న పని జరగలేదు.

శ్రీకాంత్ మనసంతా గజిబిజిగా వుంది.

ఈసురోమంటూ ఆఫీస్ కొచ్చి పడ్డాడు. కారుసుఖంపోయింది. ఆటోరిక్షా అవస్థ బాగా తెలిసొస్తోంది. ఆక్రోశం మిగులుతోంది. మెయిల్స్ చూసుకున్నాడు. కళ్లూ మనసూ తన సీవీకి ఏమైనా కాల్స్ ఉన్నాయేమోనని ఆశగా చూసినై. ఏమీలేవు.

పనిమీదకి పోలేదు మనసు. కంపెనీ నుంచి వెళ్లి పోవటం ఖాయమైనతర్వాత పనిలో ఉత్సాహమేముంటుంది? అందునా తన ఆలోచనలూ, ప్రయత్నాలూ తనవిగా వేరేదారి పట్టున్న సందర్భం ఇది.

బ్యాంక్‌రికవరీ ఆఫీసర్ నుంచీ ఫోన్. పర్సనల్‌లోన్ వాయిదాలు బకాయిలో ఉన్నాయి. నాలుగునెలలు. పొడిపొడి సమాధానం చెప్పాడు. ఆ ఆఫీసర్ గొంతుపెంచి వార్నింగిచ్చాడు. మాటతూలిమాట్లాడుతున్నాడు. కోపమొచ్చింది శ్రీకాంత్‌కి. 'ఇన్ స్టాల్ మెంట్లే కాదురా వెధవా మొత్తంలోనే రైటాఫ్ చేసుకుంటావ్‌రాబ్లడీ ఫూల్'.... తిట్టున్నాడు. అవతలివాడు ఎప్పుడో ఫోన్ కట్ చేశాడు.

'ఛీ ... ప్రవంచకమంతా ఎదురు తిరుగుతున్నట్టుంది. ఈ వెధవకీ తెలిసినట్టుంది తనకి ఉద్వాసన పలికారని ' ... ఆలోచనని పొడిగించేలోగా వీపీ నుంచి కాల్.

లేచి భారంగా ఆయన ఛాంబర్‌లోకి నడిచాడు. "మీకిచ్చిన చిన్నపనిని ఈ వారంలో పూర్తి చేసేయండి" హిందీ ఇంగ్లీష్ మిక్స్‌లో హుకుంజారీ చేశాడు, వీ.పీ.

చిర్రెత్తుకొచ్చింది. కాళ్ళుతటతటలాడిస్తూ బయటికొచ్చాడు. తమతమ నెలవులు తప్పిన తమ మిత్రులె శత్రులౌట తథ్యము సుమతీ' గుర్తుకొచ్చింది.

సీట్లోకి రాగానే నాన్న ఫోన్. వసంత పెళ్ళి. మంచి సంబంధం. పిల్లవాడి వివరాలు.. తాను తెచ్చికోలు సంతోషంతో పొడి పొడి సమాధానం చెప్పాడు శ్రీకాంత్ . మాటలు అయిపోయినై.

వేళ్లు మౌస్‌మీద విన్యాసం చేస్తున్నై.

కళ్లముందు అంకెలు... సొల్యూషన్‌దొరకని సుడోకులాగా. సైట్‌లో నిద్రపోతున్న సీవి. చక్కగా గడకర్రలా నిలబడివుంది.

టీమ్ లీడర్ శేషాద్రి వచ్చి పక్కన కూర్చో బోయి ఆగాడు. మీటింగ్ రూమ్‌లోకి వెళ్ళి మాట్లాడు కుందామంటూ కదిలాడు. శ్రీకాంత్ కూడా అతన్నను సరించాడు. వీపు మీద మురికి బట్టల్ని మోసుకు పోతున్న గాడిదలా అనిపించింది శ్రీకాంత్‌కి– తనను తాను విశ్లేషించుకుంటే! ఈ వారంలోనూ మెడమీది కత్తిలాపని!

'ఉంటే గింటే.., అయితే గియితే...' గొణుక్కున్నాడు.

–శ్రీకాంత్ ఇల్లు చేరేసరికీ రాత్రి పదకొండు దాటింది. శేషాద్రి తనకారులో దించిపోయాడు. దారిలో తాను కొని తెచ్చుకోవాలనుకున్నది తెచ్చుకోలేక పోయాడు. పిచ్చిగీతల్లా ఆలోచనలు విసుగ్గా వుంది. చిరాగ్గావుంది. ఇనుపమంచం మీద వాలిపోయాడు వాస్తవం వెక్కిరిస్తోంది. ఏమిటీ బతుకు?

చచ్చిపోదామనుకున్న ప్రయత్నం కూడా ఫలించటంలేదు. తెచ్చిపెట్టుకున్న నిద్రమాత్ర లేమైపోయినట్లు? ఏ క్లీనింగ్ ప్రాసెస్‌లోనో సుమిత్రే పారేసివుంటుంది'ఛీ' అనుకున్నాడు. ఏడుపొచ్చింది. తమాయించుకోలేకపోయాడు. మొహాన్ని దిండులో దాచుకుని ఏడ్చేశాడు. తనకీ తనవారికీ పనికి రాని బతుకైపోయింది అనిదుఃఖంపొంగుకొచ్చింది.

ఏడ్చిఏడ్చి అలసిపోయాడు. కడుపులో పేగులు అరుస్తున్నై. ఆకలి. ఠక్కున లేచి ఫ్రిజ్

# వెతుకులాట...

## సంగవేని రవీంద్ర

ఎక్కడో ఏదో జరుగుతోంది...
ఏదో పగుల్తున్న శబ్దం
ఎవరో రోదిస్తున్న శోకం...
కనిపించని గాయాల గుండా
స్రవిస్తున్నరక్తం...
దృష్యాల వేటలో అదృష్యమవుతున్న
చూపులు....
నడక సాగుతున్నాకానరానిగమ్యం....
ఏదోచేయాలనిఉంది...
ఏదీ చేయలేని నిస్సహాయత...
గొంతెత్తి పాడాలని ఉంది
స్వరం పలికేందుకు సహకరించని
ధ్వని తంత్రులు...
ముక్కలుముక్కలుగా రాలిపోతున్న
మనిషితనం గుర్తులు...
నిజాలవేటలో ఇజాల అడ్డంకులు...
గాయాలకు కన్నీళ్లకు
ఓదార్పుమలాము రాయాలనే ఉంది...
కాలినచేతులరోజువారి మెరుపుసమ్మె...
తుక్కుతుక్కుగా కాలిపోతున్న
తడిగుండెల సజీవ శకలాలు...
ఎక్కడో ఏదో జారిపోయింది..
ఎక్కడ వెతకాలోతెలియని
నిశీధిమేదస్సు....
అంతా బాగుందనే ఆకాశవాణి
రాకాసిగోల
బాధే సౌఖ్యమనే బోధకాలు వేదాలు...
మాటున దాక్కున్న శాంతి తోడేళ్లు..
ఎవరో పగలబడి నవ్వుతున్నారు...
మేకలింకా గడ్డి కోసం అరుస్తూనే ఉన్నాయి..
పులులకు అవాంఛిత ఆహ్వానం..
జలజల రాలుతున్న వంచనముళ్లపూలు.
. మళ్లీ ఏదో తప్పిపోయింది
జీవితం అంటే బతకడం అనుకున్నా..
వెతకడమేనని ఇప్పుడిప్పుడే తెలుస్తోంది...

తెరిచాడు.బ్రెడ్ వుంది.చల్లగావుంది ఆవురావురుగా దాన్నే తినసాగాడు.

దూరంగా ఎక్కడో కుక్కలు భయంకరంగా మొరుగుతున్నై.

× × ×

తెల్లవారుతూనే వచ్చారు శ్రీకాంత్ అమ్మానాన్నా. ఆశ్చర్యపోయి తేరుకున్నాడు.శ్రీకాంత్

అప్పటికి వర్షం తగ్గింది. చల్లదనం ప్రవహిస్తోంది.

కాలకృత్యాలైనై.పాలు తెచ్చాడు. అమ్మకాఫీ అందించింది. హాయిగావుంది.

పొద్దెక్కింది. లేఎండ పరచుకుంటోంది.

ముగ్గురూ హాల్లోకూచున్నారు.

'ఎంత పని భారమైనా,ఇట్టా అయిపోతే ఎట్టాగురా?' అమ్మేమాటకలిపింది.

'నిద్రాహారాలులేకపోతే శరీరమూమనసూ కూడా జావగారిపోతయ్‌రా'-నాన్న.

ఆ ఆర్ద్రత శ్రీకాంత్ కడుపులో దుఃఖాన్ని కదిలించింది.వక్కచూపులతో తమాయించు కున్నాడు. గుండెలోపల మాత్రం సమస్యల తిరణాళా, అసహాయతల మేళా జరుగుతూనే ఉన్నై.

వసంత పెళ్లిమాటలు కదిలినై. పెళ్లి కొడుకు బుద్ధి మంతుడు. పెద్దకంపెనీలో మెకానికల్ ఇంజనీర్. పేరు చంద్రమోహన్.

వింటూకూచున్నాడు శ్రీకాంత్.

నాన్న ఆయన గతాన్ని తవ్వుకోసాగాడు.

'నా స్వభావానికి విరుద్ధమైనవి ఎన్నో పనులు చేశాను నాజీవితంలో. నీకూ తెలుసు. మీ అందరినీ అందలాలెక్కించలేకపోయానేమోగానీ, నేను మాత్రం నాబాధ్యతల్నుంచి ఎన్నడూ పారిపోలేదు పేపర్లు వేశాను; పాలమ్మాను .ట్యూషన్లు చెప్పాను. షాపుల్లో లెక్కలురాశాను . భయంకరమైన ఆకలీ నిస్సహాయతలు ఆవరించినప్పుడు కూడా పిచ్చిపిచ్చిఆలోచనలు చెయ్యలేదు'. ఆగేడు.

ఉలిక్కిపడ్డాడుశ్రీకాంత్. తన ఆలోచనలూ, ప్రయత్నమూ వీళ్ళకి తెలిసిపోయాయా? ఏమిటీ నాన్నమాటలధోరణి? కొంచెంగా తలెత్తితండ్రిని చూశాడు, ఆయన మొహంలో ఏభావమూ ద్యోతకం కాలేదు. తల్లికేసి చూస్తే ఆమె మొహంపరమ ప్రసన్నంగా ఉంది.

"రోగాలూ రొష్టులూ, పురుళ్లూ పున్నేలూ, పండగలూ పబ్బాలూ ఎన్నెన్నో... వచ్చాయి, పోయాయి. ఎత్తుపల్లాలు ఉండనే ఉంటయ్-గతుకుల బాటలో"- అమ్మ

'పేదరికం అనుభవించామేకానీ తప్పుడు ఆలోచనలు చేయలేదు. సర్వకాలాల్లోనూ వెన్నెల్లో ఆడుకోవాలంటే తీరేకోరికేనా?"

చాలా నిమిషాల మౌనం

"కాడిపారేసి పారిపోవటం పరిష్కారం కాదు. వసంత పెళ్లి జరిగిపోతుంది.ఎవ్వరూదిగులు పడక్కర్లేదు.నేచెప్పిన బతుకు పాఠం అన్నికాలాల్లోనూ అందరికీ అన్వయిస్తుందిరా.అదే ఒకచో నేలను పవ్వళించు... పద్యం. విడీవిడని చిక్కులు ఉంటూనే వుంటై"

షాక్ తిన్నాడు శ్రీకాంత్. అమ్మానాన్నల బతుకుపోరాటం,అత్తామామల చాలీచాలని సంసారం .. గతమంతా గిరగిరా కళ్ళముందు తిరిగింది.

-ఆ సాయంత్రమే అమ్మానాన్నా తిరుగుప్రయాణం .

బస్‌స్టాండ్‌లో,

నాన్నఅన్నాడు"చరితా చరణ్ మనవుళ్లో చదువుకుంటారు.సుమిత్రా నువ్వూ మీ వ్యవహారాలు పూర్తిచేసుకుని త్వరగా వచ్చేయండి. పెళ్ళి పనులు చాలా ఎదురు చూస్తున్నై సంపూర్ణ - మధు బాగా ముందే వస్తున్నారనుకో . అయినా మీరు ముఖ్యంకదూ"

బస్ కదిలిపోయింది

× × ×

అమ్మా నాన్నల రాకలో , వారిమాటల తాత్పర్యంలో సుమిత్ర పాత్రవుందా?.' క్షణం సేపు ఆలోచించాడు, శ్రీకాంత్.ఆ అవకాశం లేదు. మరి ... ఈ పరిణామం? జరిగిన సంఘటనల్ని , త్వరత్వరగా పునశ్చరణ చేసుకున్నాడు. మెరుపు మెరిసింది! సుధీర్ కళ్ళముందు మెదిలాడు. మనసంతా ఆందోళనతో నిండింది.

రక్కున ఆటో ఎక్కి సుధీర్ ఇంటిముందు వాలేడు.

అక్కడ,

అప్పటికేఆదుర్ఘటన జరిగిపోయింది.'సుధీర్ ఈజ్ నోమోర్'! పాతసహోద్యోగుల కన్నీరు పల్లవిస్తోంది!

పాపం-సుధీర్‌కి అమ్మానాన్నా లేరు. ఆదుకునే సంపూర్ణా మధులూ లేరు!!!


వినాయక చవితి శుభాకాంక్షలతో....

స్వగృహ ఫుడ్స్

Swagruha® Foods

Opp : P.W.D. Grounds, M.G. Road, VIJAYAWADA - 10
Phone : 2475763, Fax : 0866 - 2480200.
Eluru Road (Canara Bank Building).
Near Vijaya Talkies, Vijayawada - 520 002. Ph : 6626263.
10/2, Arundelpet, Guntur - 522 002. Ph : 2235350.
Visit us : www.swagruhafoods.net